పత్రికాప్రకటన కాకినాడ, ఆగస్టు 21, 2018.

జిల్లాలో జీవ వైవిధ్య సంరక్షణ కార్యక్రమాలు అమలు చేయుటకు పర్యాటక శాఖ, ఉపాధి హామీ పథకం క్రింద 2 – 3 కోట్లు రూపాయలు సమకూర్చుటకు ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారంనాడు కలక్టరేట్ విధాన గౌతమీ సమావేశపు హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్యబోర్డు గుంటూరు వారు ఏర్పాటు చేసిన అవగాహన మరియు వర్కుషాపులో కలక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ జీవ వైవిధ్య సంరక్షణకు పర్యాటక శాఖ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధితో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు చర్యలు చేపట్టాలన్నారు . డివిజనల్ అటవీ శాఖాధికారి (వైల్డ్ లైఫ్) రాజమహేంద్రవరంను జీవ వైవిధ్య సంరక్షణ కార్యక్రమాలకు నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. వచ్చే సెప్టెంబరు మొదటి , రెండవ వారాల్లో జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఆవగాహన కల్పిస్తామన్నారు. జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలు ఇంకా బాగా పని చేయుటకు జీవవైవిధ్య సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు కావల్సిన కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, చెట్లు నరక కూడదని తెలిపారు. జీవ వైవిధ్య చట్టం పై మెంబర్, కన్వీనర్లతో డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి రెవెన్యూ, ఎంపిడిఓ, తహశీల్దార్ , ఇతర అధికార్లకు దీని ప్రాముఖ్యత తెలియజేస్తామని కలక్టర్ చెప్పారు. వర్షాకాలం మొదలు అయినందున జీవ వైవిధ్య మండలి నిధులు ఉపాధి హామీ పథకం సమన్వయంతో డీప్ ప్లాంటేషన్ పనలు చేయిస్తామన్నారు.

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సుంకర పావని మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో కోరంగి మడ అడవులు, మారేడుమిల్లి అటవీ ప్రాంతం, పాపికొండలు, వివిధ రకాలు వున్నాయని, ప్రకృతిని పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత మన అందరిపై ఉందన్నారు. జీవ వైవిధ్యంలో అనేక రకాల జీవ రాశులు, మొక్కలు ఉంటాయని వాటిని కాపాడుకోవాలనే అవగాహన అందరికీ కల్పించాలన్నారు. మొక్కలు యొక్క సైంటిఫిక్ పేర్లు చెప్పి వాటిని కాపాడు కోవడానికి ఏమి చర్యలు తీసుకోవాలో జీవ వైవిధ్య యాజమాన్య కమిటీలు తెలియజేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య బోర్డు ఛైర్మన్ ఎస్.బి.ఎల్. మిశ్రా అవగాహన మరియు వర్కుషాపు లో పాల్గొని మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలు జీవ వైవిధ్య సంరక్షణలో ముఖ్య కార్యకర్తలుగా ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య సంస్థ జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఏర్పాటు చేసి వాటి సంరక్షణకు పాటు పడుతుందని ఛైర్మన్ తెలిపారు. 1992 సంవత్సరంలో ధరిత్రి సదస్సు ద్వారా జీవ వైవిధ్య సంరక్షణకు ఒక ఒడంబడికను ప్రపంచ దేశాలు చేసారన్నారు. 2002లో భారత ప్రభుత్వ జీవవైవిధ్య చట్టంను తీసుకువచ్చి అన్ని రాష్ట్రాల్లో జీవవైవిధ్య మండలులు ఏర్పాటు చేయుట జరిగిందని తెలిపారు. జీవవైవిధ్య సంరక్షణ, జీవ వనరులు సుస్థిర వినియోగం, జీవవనరులు వినియోగం ద్వారా సమకూరు ప్రయోజనాలు లక్ష్యాలు చేరుకొనుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి , 284 జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తోందన్నారు. జీవ వైవిధ్య పట్టికలు తయారు చేస్తూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అటవీ శాఖాధికారిణి నందనీ సలారియా మాట్లాడుతూ జీవ వైవిధ్యం పై అన్ని శాఖల అధికారులకు నియమనిబంధనల పై అవగాహన కల్పిస్తోందన్నారు. రాష్ట్ర స్థాయి లోను, జిల్లా స్థాయిలోను జీవ వైవిధ్య బోర్డు కమిటీలను ఏర్పాటు చేసి వర్కుషాపులో అవగాహన కల్పించిందన్నారు . డివిజన్, మండల, గ్రామ స్థాయిలో కూడా జీవ వైవిధ్యం పై అవగాహన కల్పించి ఆటవీ ప్రాంతాల్లో నివశించే జీవ రాసులు , మొక్కలు కాపాడు కోవాల్సిన ప్రాధాన్యత తీసుకోవల్సిన చర్యల పై తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 36 ఫోరమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల సహకారంతో ప్రకృతిలో దొరికే వనరులను సంరక్షించుకోవడం పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మత్స్యశాఖ , అటవీ శాఖ తదితర శాఖలకుసాంకేతిక సహకారం ఇవ్వడం జరుగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్పిఐ ప్రిన్సిపల్ డా. టి.రవిశంకర్, వ్యవసాయ శాఖ డిడి వి.టి రామారావు పవర్పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా జీవ వైవిధ్యం, వ్యవసాయ శాఖ పనులపై వివరించారు.

ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ (వైల్డ్లైఫ్) రాజమహేంద్రవరం అనంత శంకర్,ఆర్.శ్రీనివాసరావు డిఎఫ్ఓ(సోషల్ ఫారెస్ట్రీ), అటవీ శాఖాధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )